# 14. వనరుల యొక్క పరిచయం

**ఈ శీర్షికలో చదవడం ద్వారా మీకు ఏమి అర్థమయింది? వనరులు అంటే ఏమిటి? ప్రతి ఒక్కరి జీవితంలో ఒక లక్ష్యం లేదా గురి ఉంటుంది. ఈ లక్ష్యాలను పూర్తి చేయడానికి మనకు కొన్ని అవసరాలు ఉంటాయి. మన లక్ష్యాలను చేరుకునేందుకు మనము ఉపయోగించే వాటిని వనరులు అని అంటాము. ఇప్పుడు మీ యొక్క లక్ష్యం 10వ తరగతి పరీక్ష ఉత్తీర్ణులవ్వాలని, మీకు కావలసినవి సమయం, శక్తి, పుస్తకాలు, కాగితం, పెన్ను మరియు ఉపాధ్యాయులు మొదలైనవి.**

**ఉద్దేశ్యం**

- లక్ష్యాలు - వనరులు నిర్వహణ అర్థం చేసుకుంటాము.
- విభిన్న లక్ష్యాలను గుర్తించటం
- రోజువారి నిర్వహణ యొక్క ప్రాముఖ్యత
- మూల్యాంకనం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవడం

**ఆక్టివిటి-1 :** లక్ష్యం అను పదమును తీసుకుని మైండ్ మ్యాప్ చేయాలి. ప్రతి విద్యార్థికి వేరు వేరు లక్ష్యాలు ఉంటాయి. ప్రతి ఒక్కరు వారి లక్ష్యాలను చెప్పి వాటిని పూర్తి చేయడానికి కావలసిన వనరులను గురించి చెప్పాలి.

**రండి చర్చిద్దాము :**

1. లక్ష్యము అంటే ఏమిటి? 2. నిర్వహణ మరియు వనరులు అంటే ఏమిటి?

ఈ విషయంపై చర్చించండి.

**ఆక్టివిటి-2 :** విద్యార్థుల ద్వారా వచ్చిన లక్ష్యాల నుండి ఏదైనా ఒక లక్ష్యమునకు సంబంధించిన వనరులపై మైండ్ మ్యాప్ ఆక్టివిటి లేదా చర్చ జరపాలి మరియు వాటికి కావలసిన వనరులను గురించి అర్థం చేయాలి. ఆ లక్ష్యాలు మరియు వాటికి అవసరమైన పరికరములను వనరులు అని అంటారు. వనరులు 2 రకాలు

1. మానవ వనరులు : ఈ వనరులు ఒక వ్యక్తిలో స్వయంగా ఉండే గుణాలు. ఉదాహరణ : జ్ఞానం, శక్తి, నైపుణ్యం మొ॥వి.

2. మానవేతర వనరులు : ఈ వనరులు ప్రతి ఒక్కరికి ఉపయోగపడేవి. ఒక వ్యక్తితో పాటు వేరే వ్యక్తులు కూడా వాటిని ఉపయోగించవచ్చు.

నిర్వహణ : లక్ష్యాన్ని సాధించడానికి అందుబాటులో ఉన్న వనరులపై నియంత్రణ / సంస్థ యొక్క ప్రక్రియ,

విధానం మరియు నిర్ణయం : అవసరమైతే నిర్వహణ యొక్క ప్రతి పనుల యొక్క దశలకు సంబంధించిన నిర్ణయం తీసుకోవడం లేదా కావల్సిన మార్పులను చేయడం. దీనిని విధాన నిర్ణయం అని అంటారు.

**ఆక్టివిటి-3 :** 4 లేదా 5 మంది విద్యార్థులను సమూహాలుగా విభజించి నిర్వహణ ప్రక్రియ యొక్క దశలను అర్థం చేసి వారికి కొన్ని చీటీలను ఇవ్వాలి. ఉదాహరణకు పార్టీకి లేదా వివాహానికి వెళ్ళడానికి ప్రణాళిక వేయండి. దీపావళి పండుగను జరుపుకోవడానికి ప్రణాళిక వేయండి. పుష్కరాలకు వెళ్ళడానికి ప్రణాళిక వేయండి. పుట్టినరోజు వేడుకను జరుపుకోవడానికి ప్రణాళికను తయారు చేయండి. విహార యాత్రకు వెళ్ళడానికి ప్రణాళిక తయారు చేయండి. ఇల్లు కట్టడానికి, కబడ్డీ మ్యాచ్‌లో గెలుపు పొందడానికి, నాన్నకు ఇష్టమైన వంటకాలను తయారు చేయడానికి, పరీక్ష పాస్ కావడానికి, బైక్ లేదా కారు కొనుగోలుకు, ఆశా వర్కర్ల పని చేయడానికి మొ॥వి.

లేదా

4 లేదా 5 సమూహాలుగా ఉన్న విద్యార్థుల నుండి ప్రతి సమూహానికి వారు ఒక నాయకుడు లేదా లీడర్‌ను ఎన్నుకొని మరియు 2వ విద్యార్థిని పర్యవేక్షకునిగా తీసుకోవాలి. చీటీ సహాయంతో తరగతికి దగ్గరలో ఉన్న వనరులను నిర్ణీత సమయంలో తీసుకొని రమ్మని చెప్పాలి. ఉదాహరణకి 5 రకాల ఆకులు, కొన్ని రకాలైన రిజిష్టర్లు, 3 లేదా 4 రకాల చున్నీలు లేదా 2 లేదా 3 ఒకే రంగు గల చున్నీలు, 4 పెన్సిళ్ళు, 4 రబ్బర్లు మరియు ఇలాంటివి ఇంకేమైనా కొన్ని వస్తువులు తీసుకు రమ్మని చెప్పాలి. సమయం అయిన తరువాత లీడర్ లేదా పర్యవేక్షకుడు సమూహం యొక్క లోపాలు మరియు మంచిని చెప్తారు. అలాగే వాటిని మెరుగుపరచడానికి గల మార్గాలపై చర్చించండి.

**ఆక్టివిటి-4 :** ప్రతి విద్యార్థి వారి లక్ష్యాలను తెలియజేయమని అడగాలి. వారు ఆ లక్ష్యాన్ని ఎలా సాధించగలరు అనే దానిపై వారు ప్రదర్శన ఇవ్వాలి.

**కఠిన పదాలు :** నిర్వహణ, వనరులు, లక్ష్యము, ప్రణాళిక, నైపుణ్యము, విధాన నిర్ణయం